'పేట' లిఫ్ట్‌లో కీలక ముందడుగు

నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకానికి నీటిని అందించనున్న భూత్పూర్ జలాశయం

- ఈఐఏకు ఎస్ఈఐఏఏ ఆమోదముద్ర
- పర్యావరణ అధ్యయనానికి విధివిధానాలు జారీ
- లక్ష ఎకరాలకు సాగునీరందించే ప్రాజెక్టుకు మార్గం సుగమం

హైదరాబాద్, ఆగస్టు 26 (తెలుగుప్రభ) : నారాయణపేట – కొడంగల్ ఎత్తిపోతల పథకం నిర్మాణంలో అత్యంత కీలకమైన ముందడుగు పడింది. ఈ భారీ ప్రాజెక్టుకు సంబంధించిన పర్యావరణ ప్రభావ అంచనా (ఈఐఏ) అధ్యయనాన్ని చేపట్టేందుకు రాష్ట్ర పర్యావరణ ప్రభావ మదింపు సంస్థ (ఎస్ఈఐఏఏ) అధికారికంగా ఆమోదముద్ర వేసింది. ఈ మేరకు అధ్యయనానికి అవసరమైన విధివిధానాలను (టీఓఆర్) జారీ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. పర్యావరణ తుది అనుమతులు సాధించే ప్రక్రియలో ఇది మొదటి, అత్యంత కీలకమైన దశ కావడంతో.. ప్రాజెక్టు పనులు వేగవంతం కావడానికి మార్గం సుగమమైంది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పథకం ద్వారా సుమారు లక్ష ఎకరాలకు సాగునీరు, 10 మండలాల్లోని 123 గ్రామాల్లోని 6 లక్షల మందికిపైగా ప్రజలకు తాగునీరు అందించాలన్నది లక్ష్యం. రైతుల వలసలు, ఆత్మహత్యలను నివారించి, ఈ ప్రాంతాలను సస్యశ్యామలం చేయడమే ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశం.

సమగ్ర అధ్యయనానికి ఆదేశం

ఎస్ఈఐఏఏ జారీ చేసిన విధివిధానాల ప్రకారం.. నీటిపారుదల శాఖ ఇప్పుడు ఒక సమగ్ర పర్యావరణ ప్రభావ నివేదికను సిద్ధం చేయాల్సి ఉంటుంది. ఈ అధ్యయనంలో భాగంగా ప్రాజెక్టు పరిధిలోని గాలి, నీరు, నేల నాణ్యత, జీవవైవిధ్యం, అటవీ ప్రాంతాలు, వృక్ష, జంతుజాలంపై చూపే ప్రభావం, సామాజిక – ఆర్థిక అంశాలు, నిర్వాసితుల సమస్యలు, పునరావాస ప్రణాళిక, పర్యావరణ నష్ట నివారణ చర్యలతో కూడిన పర్యావరణ నిర్వహణ ప్రణాళిక లాంటి అనేక కీలక విషయాలపై నివేదికను రూపొందించాల్సి ఉంటుంది. సామాజిక, పర్యావరణ ప్రభావాలను కనిష్ఠ స్థాయికి తగ్గించేందుకే ప్రాజెక్టు అలైన్‌మెంట్‌ను ఖరారు చేసినట్లు అధికారులు కమిటీకి వివరించారు. తక్కువ భూసేకరణ, అటవీ భూమికి నష్టం వాటిల్లకుండా, తక్కువ సంఖ్యలో చెట్లను తొలగించే ప్రత్యామ్నాయాన్ని ఎంచుకున్నట్లు తెలిపారు. ఈ అధ్యయనం పూర్తయిన తర్వాత, తుది నివేదికను ప్రజాభిప్రాయ సేకరణకు ఉంచి, ఆ తర్వాత తుది పర్యావరణ అనుమతి కోసం మళ్లీ ఎస్ఈఐఏఏకు సమర్పిస్తారు. ఈ ప్రక్రియ విజయవంతంగా పూర్తిచేస్తే, ప్రాజెక్టు నిర్మాణ పనులు ప్రారంభించడానికి మార్గం సుగమం అవుతుంది. ఎస్ఈఐఏఏ టీఓఆర్ జారీ చేయడంతో, దశాబ్దాల కల అయిన ఈ ప్రాజెక్టు సాకారమయ్యే దిశగా ప్రభుత్వం ఒక బలమైన ముందడుగు వేసినట్లైంది.

తొలగిన అడ్డంకులు

ఇటీవల జరిగిన ఎస్ఈఐఏఏ సమావేశంలో నీటిపారుదల శాఖ అధికారులు ప్రాజెక్టు ప్రతిపాదనలను సమర్పించారు. ఈ పథకం అంతర్రాష్ట్ర సరిహద్దుకు 10 కిలోమీటర్ల పరిధిలో ఉన్నందున, పొరుగు రాష్ట్రమైన కర్ణాటక ప్రభుత్వం నుంచి నిరభ్యంతర పత్రం (ఎన్ఓసీ) తప్పనిసరి. ఈ నేపథ్యంలో అధికారులు ఇప్పటికే కర్ణాటక ప్రభుత్వం నుంచి పొందిన ఎన్ఓసీని కమిటీకి సమర్పించారు. సమగ్ర పత్రాలను, రాష్ట్ర నిపుణుల మదింపు కమిటీ (ఎస్ఈఏసీ) సిఫార్సులను క్షుణ్ణంగా పరిశీలించిన మీదట, ఎస్ఈఐఏఏ ఈ ప్రాజెక్టును బీ1 కేటగిరీ కింద పరిగణించి, ఈఐఏ అధ్యయనం కోసం టీఓఆర్ జారీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రస్తుతం ఈ ప్రాజెక్టు భూసేకరణ దశలో ఉందని అధికారులు తెలిపారు.

అంగన్‌వాడీల్లో 'బ్రేక్‌ఫాస్ట్'కు రూ.100 కోట్లు!

- ప్రతిపాదనలు సిద్ధం చేసిన అధికారులు
- ఆర్థిక శాఖ నుంచి గ్రీన్ సిగ్నల్ రాగానే అమలు
- 'టీజీ ఫుడ్స్' ద్వారా రెడీ-టు-కుక్ మిశ్రమాలు

హైదరాబాద్, ఆగస్టు 26 (తెలుగుప్రభ) : రాష్ట్రంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు పౌష్టికాహారాన్ని మరింత బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కీలక అడుగు వేస్తోంది. ఇందులో భాగంగా రోజూ ఉదయం వేడివేడి అల్పాహారం అందించేందుకు 'బ్రేక్‌ఫాస్ట్ పథకం' ప్రవేశపెట్టాలని మహిళా, శిశు సంక్షేమ శాఖ ఇప్పటికే నిర్ణయించింది. ఈ బృహత్తర పథకం అమలు కోసం సుమారు రూ.100 కోట్లు అవసరమవుతాయని అంచనా వేస్తూ ప్రభుత్వానికి సమగ్ర ప్రతిపాదనలు పంపింది. ఆర్థిక శాఖ ఆమోదం లభించగానే ఈ పథకం రాష్ట్రవ్యాప్తంగా అమల్లోకి రానుంది. పేద, మధ్యతరగతి కుటుంబాలకు అంగన్‌వాడీ కేంద్రాలు అందిస్తున్న సేవలు వెలకట్టలేనివి. ఉదయాన్నే పనులకు వెళ్లే తల్లిదండ్రులు తమ పిల్లలను ఈ కేంద్రాల్లో వదిలి వెళ్తుంటారు. అయితే, ఉదయం పూట హడావిడిలో చాలామంది చిన్నారులు ఏమీ తినకుండా, పరిగడుపుతోనే కేంద్రాలకు వస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఇది వారి ఆరోగ్యంపై, ఎదుగుదలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ సమస్యను పరిష్కరించే లక్ష్యంతో ప్రభుత్వం ఈ నూతన పథకానికి శ్రీకారం చుట్టింది.

పైలట్ ప్రాజెక్ట్ విజయంతో ముందుకు..

ఈ పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయడానికి ముందు.. హైదరాబాద్‌లోని కొన్ని అంగన్‌వాడీల్లో ప్రయోగాత్మకంగా అల్పాహారాన్ని అందించగా.. సత్ఫలితాలనిచ్చింది. బ్రేక్‌ఫాస్ట్ అందించడం ప్రారంభించాక చిన్నారుల హాజరు ఏకంగా 30 శాతం పెరిగింది. ఈ సానుకూల స్పందనతో ఉత్తేజితులైన అధికారులు, పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేసేందుకు నివేదికలు, బడ్జెట్ ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ప్రస్తుతం అంగన్‌వాడీల్లో మధ్యాహ్న భోజనంతోపాటు స్నాక్స్ అందిస్తున్నారు. అలాగే ఉదయం కూడా పోషకాలతో కూడిన వేడి అల్పాహారం అందించాలని ప్రభుత్వం యోచిస్తోంది. మెనూలో వేడివేడి ఉప్మా, కిచిడీ వంటి రుచికరమైన, ఆరోగ్యకరమైన వంటకాలను చేర్చనున్నారు. అంగన్‌వాడీ సిబ్బందిపై అదనపు భారం పడకుండా, నాణ్యతలో రాజీ లేకుండా ఈ పథకాన్ని అమలు చేసేందుకు తెలంగాణ ఫుడ్స్ సహకారం తీసుకోనున్నారు. అవసరమైన పదార్థాలన్నీ కలిపి, పై చేసిన రెడీ – టు – కుక్ ఉప్మా రవ్వ మిశ్రమాన్ని ప్యాకెట్ల రూపంలో నేరుగా కేంద్రాలకు సరఫరా చేస్తారు. అక్కడి సిబ్బంది కేవలం వేడి నీటిలో ఆ మిశ్రమాన్ని కలిపితే నిమిషాల్లో అల్పాహారం సిద్ధమవుతుంది. దీనివల్ల సమయం ఆదా అవడంతోపాటు అన్ని కేంద్రాల్లో ఒకే రకమైన రుచి, నాణ్యతను పాటించేందుకు వీలు కలుగుతుంది. ప్రభుత్వం నుంచి ఆమోదం లభించిన వెంటనే, ఈ పథకం రాష్ట్రంలోని వేలాది మంది చిన్నారులకు పౌష్టికాహార భద్రతను అందించనుంది.

పాలనను గాలికొదిలేసిన సీఎం

హైదరాబాద్, ఆగస్టు 26 (తెలుగుప్రభ) : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనా వ్యవహారాలను పక్కనపెట్టి పర్యటనలతో కాలం గడుపుతున్నారని బీజేపీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి ఎన్వీ సుభాష్ విమర్శించారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 20 నెలల పాలనలో ప్రజా సమస్యలను పట్టించుకోకుండా, తెలంగాణ ప్రజాధనాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రచారానికి, అధిష్టానం సౌకర్యాలకు తరలిస్తున్నారని ఆరోపించారు. 50 సార్లు ఢిల్లీ, బిహార్, విదేశీ పర్యటనలకు వెళ్లారని.., ఇది ఆయన పాలనపై ఉన్న శ్రద్ధకు నిదర్శనమని ఎద్దేవా చేశారు. 'తాము ఎన్నుకున్న ముఖ్యమంత్రి రాష్ట్రంలో కాకుండా ఢిల్లీలోనో, ఇతర రాష్ట్రాల్లోనో ఉంటున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సీఎంను కలవాలంటే ఆయన సెక్రటేరియట్‌కు రారు.. ప్రజలకు అందుబాటులో ఉండరు' అని విమర్శించారు. సీఎంగా, హోం మంత్రిగా రేవంత్ రెడ్డి పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. రాష్ట్రంలో 22.4 శాతం నేరాలు పెరిగాయని, మహిళలపై అత్యాచారాలు, దాడులు భయంకరంగా పెరిగాయన్నారు. విద్యాశాఖ పరిస్థితి దారుణంగా ఉందని, నిధుల కొరతతో గురుకులాలు మూతపడుతున్నాయని, యూనివర్సిటీల్లో 2,600 పోస్టులు ఖాళీగా ఉన్నాయని, అధ్యాపకులకు జీతాలు కూడా సరిగా రావడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే 2 లక్షల ఉద్యోగాలు, రూ.4 వేల నిరుద్యోగ భృతి ఇస్తామని రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో భాగంగా స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి, ఇప్పుడు చేతులెత్తేసి మళ్లీ అదే మాటలతో మోసం చేస్తున్నారని మండిపడ్డారు. కేంద్రం నుంచి వచ్చే నిధులను సద్వినియోగం చేసుకోకుండా, రాష్ట్ర కేబినెట్ మంత్రులు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారానికి నిధులు తరలిస్తున్నారని ఆరోపించారు. ఈ ప్రభుత్వం కేవలం ఈవెంట్ మేనేజ్‌మెంట్‌తో నడుస్తోందని, విదేశీ పర్యటనలతో ఒప్పందాలు జరిగాయని చెబుతున్నా రాష్ట్రానికి ఒక్క పైసా పెట్టుబడి రాలేదని అన్నారు. రేవంత్ రెడ్డి తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే ఇతర రాష్ట్రాల్లో పర్యటిస్తూ బీజేపీపై దుష్ప్రచారం చేస్తున్నారని, రానున్న కాలంలో ప్రజలు కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కల్యాణ్ నాయక్ మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఉస్మానియా యూనివర్సిటీకి వెళ్లి అర్బన్ నక్సలైట్లను పొగిడారని విమర్శించారు. అన్ని బారికేడ్ల మధ్య యూనివర్సిటీ ఎందుకు వచ్చారని ప్రశ్నించారు. యూనివర్సిటీకి మళ్లీ వస్తా అనేది బూటకమన్నారు.

ఇండి కూటమే ఓట్ చోరీ చేసింది

బీజేపీ నాయకుడు మర్రి శశిధర్‌రెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 26 (తెలుగుప్రభ) : 'ఓట్ల దొంగతనం (ఓట్ చోరీ) అనేది కేవలం కట్టుకథ. ఆ నినాదాన్ని అడ్డం పెట్టుకుని లోక్ సభ ఎన్నికల్లో ప్రజలను ఇండి కూటమి తప్పుదోవ పట్టించి ఓట్లు దొంగిలించింది' అని బీజేపీ సీనియర్ నాయకుడు మర్రి శశిధర్‌రెడ్డి ఆరోపించారు. మంగళవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజ్యాంగాన్ని మార్చేస్తారని, రిజర్వేషన్లు తీసేస్తారని అబద్ధపు ప్రచారం చేసి, ఒక తప్పుడు నరేటివ్‌ను సృష్టించడం ద్వారానే వారు ఓట్లు పొందారని, అసలైన ఓట్ల దొంగతనం అంటే అదేనన్నారు. రాహుల్ గాంధీ బిహార్ ఓటర్ల జాబితాపై చేస్తున్న ఆరోపణలు నిరాధారమైనవన్నారు. 'బిహార్‌లో 7.89 కోట్ల మంది ఓటర్లు ఉంటే, జాబితా సవరణలో భాగంగా 65 లక్షల ఓట్లు తొలగించారు. ఇది కేవలం 0.8 శాతం మాత్రమే. ఒక్క శాతం కూడా మార్పు లేని విషయాన్ని పట్టుకుని రాద్ధాంతం చేస్తున్నారు. ఈ ముసాయిదా జాబితాపై అభ్యంతరాలు తెలిపేందుకు సెప్టెంబర్ 1 వరకు గడువు ఉంది. ఈ వాస్తవాలను దాచిపెట్టి, కేవలం రాజకీయ లబ్ధి కోసమే రాహుల్ గాంధీ ప్రజలను రెచ్చగొడుతున్నారు' అని విమర్శించారు. రాష్ట్రంలో ఓట్ల దొంగతనం వల్లే బీజేపీ 8 ఎంపీ సీట్లు గెలిచిందని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్ వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. 'ఢిల్లీలో రాహుల్ చెప్పిన మాటలనే ఇక్కడ ఈయన పునరావృతం చేస్తున్నారు. ఇది ఆయన మజ్బూరీ (అవసరం) అన్నారు. కరీంనగర్‌లోని చల్మెడ మెడికల్ కాలేజీలో వేల సంఖ్యలో ఉన్న బోగస్ ఓట్లను ఆధారాలతో సహా బయటపెట్టి, వాటిని తొలగించేలా బీజేపీ పోరాడింది. బోగస్ ఓట్లను ఏరివేయిస్తే అది ఓట్ల దొంగతనం ఎలా అవుతుంది. రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలంటే ఓటర్ల జాబితా ప్రక్షాళన జరగాలి. జీహెచ్ఎంసీ పరిధిలోని 24 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) చేపట్టాలి' అని ఎన్నికల సంఘాన్ని శశిధర్ రెడ్డి డిమాండ్ చేశారు.

అక్రమంగా మద్యం లేబుల్స్ తయారీ ముఠా గుట్టురట్టు

హైదరాబాద్, ఆగస్టు 26 (తెలుగుప్రభ) : కుషాయిగూడలో అక్రమంగా మద్యం లేబుల్స్ తయారీ చేస్తున్న ముఠా గుట్టురట్టు అయింది. కొన్ని రోజుల కిందట హుజూర్‌నగర్‌లో నకిలీ మద్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అక్కడ లభించిన ఆధారాలను పరిగణలోకి తీసుకొని మంగళవారం కుషాయిగూడలో ఎక్సైజ్ స్టేట్ టాస్క్ ఫోర్స్ ఎస్టీఎఫ్ఎటీం అంజిరెడ్డి బృందం ఓ ఫ్యాక్టరీలో సోదాలు నిర్వహించారు. నకిలీ మద్యానికి లేబుల్స్ వేసి అసలైన మద్యంగా అమ్ముతున్నట్టు గుర్తించారు. సోదాలు నిర్వహించి మద్యం లేబుల్స్ మిషన్లను, 15 రకాల సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. యూనిట్ నిర్వాహకులు నవీన్ గౌడ్, నివావత్ రాజేశ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు.

SRI CHAITANYA TECHNICAL CAMPUS
(Affiliated to JNTUH | Approved by AICTE | Regd. by Govt. TG.)
Sheriguda (V), Ibrahimpatnam (M), Ranga Reddy Dist: 9603385732
www.srichaitanya.ac.in TGEAMCET Code: CHET
SPOT ADMISSION NOTIFICATION FOR B.TECH 1st YEAR - 2025 – 2026
Few left over seats are available in **B.Tech: CSD, CSE, CSM, CIVIL, ECE, EEE & MECH.** Interested and eligible candidates who have not taken admission anywhere so far can attend Spot admissions in college campus on **29.08.2025 at 10 am** along with all original certificates and prescribed Tuition fee.
The admissions will be made as per guidelines given by Convenor, TGEAMCET 2025 admissions.
Sd/- Principal

Nippon india Mutual Fund
Wealth sets you free
Mutual Fund Investor Awareness Program
To increase awareness about Mutual Funds, we conduct **Investor Awareness Programmes (IAPs)** across the country.
Schedule of upcoming IAP is as mentioned below:

Date	Time	Location
29th August, 2025	06:00 PM	Kothapet

Venue: Hotel Nakshatra INN, H No - 11-9-5, Pillar No A1595, Kothapet X Road, Hyderabad-500035.
Name: K Suresh | **Mob. No.:** 9346603365
Nippon Life India Asset Management Limited | CIN : L65910MH1995PLC220793
Good gets better
Mutual Fund investments are subject to market risks, read all scheme related documents carefully.

తెలంగాణ గ్రామీణ బ్యాంక్
(స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారిచే స్పాన్సర్ చేయబడినది)
రీజనల్ బిజినెస్ ఆఫీస్ హైదరాబాద్- 2:
ఇం.నెం.2-1-520, 2వ అంతస్తు, విజయశ్రీ సాయి సిలెస్టియా, వీధి నెం.9, నల్లకుంట, శంకర్‌మఠ్ రోడ్, హైదరాబాద్, తెలంగాణ- 500044. ఫోన్: 040-27673003
స్వాధీనతా ప్రకటన (రూల్ 8(1) స్థిరాస్తి కొరకు)
అది అలా ఉండగా, **తెలంగాణ గ్రామీణ బ్యాంక్** అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్,2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 3తో చదవబడే యాక్ట్ యొక్క సెక్షన్ 13(12) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని సదరు నోటీసులు స్వీకరణ తేదీ నుండి 60రోజుల లోపుగా నోటీసులలో తెలియజేయబడిన **రూ.20,92,701/- (రూపాయలు ఇరవై లక్షలు తొంభై రెండు వేల ఏడు వందల ఒక్కటి మాత్రమే)** లను తిరిగి చెల్లించవలసిందిగా **రుణగ్రహీతలు: శ్రీ పొడుటూరి జగత్ రెడ్డి తండ్రి నారాయణ రెడ్డి** వారిని కోరుతూ **14-05-2025** తేదీతో **డిమాండ్ నోటీసు** జారీచేసినారు.
రుణగ్రహీత రుణబకాయి తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు యాక్ట్ యొక్క రూల్-8తో చదవబడే సదరు యాక్ట్ యొక్క సెక్షన్ 13(4) కింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇచ్చట దిగువ వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు **ఆగస్టు 18న రోజు 2025న స్వాధీనము** చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేస్తూ ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది.
సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలైననూ **రూ.21,57,126/- (రూపాయలు ఇరవై ఒక్క లక్షలు యాభై ఏడు వేల నూట ఇరవై ఆరు మాత్రమే) +** 04.08.2025 నుండి దానిపై తదుపరి వడ్డీ, వ్యయాలు వగైరా కొరకు **తెలంగాణ గ్రామీణ బ్యాంక్** వారి ఛార్జికి లోబడియుండునని ముఖ్యముగా రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలముగా హెచ్చరించడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవల్సిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.
స్థిరాస్తి వివరణ: మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, కుత్బుల్లాపూర్ మండలం మరియు మున్సిపాలిటీ, జీడిమెట్ల గ్రామం వద్ద ఉన్న సర్వే నెం. 70/ఎ, బ్లాక్-2లోని "అవర్ హోమ్స్" గల అపార్ట్‌మెంట్‌లోని ఫ్లాట్ నెం.ఆ 11 భాగము (తూర్పు వైపు పోర్షన్), 17 భాగము (ఉత్తరం వైపు పోర్షన్), 18 మరియు 19 లలోని 828 చ.గ.లలో 40 చ.గ.ల భూమి అవిభాజ్య వాటా, స్టిల్ట్ ఫ్లోర్‌లో 120 చ.అ.ల ఒక కార్ పార్కింగ్ ఏరియాతో పాటు 1100 చ.అ.ల (కామన్ ఏరియాతో కలుపుకొని) ప్లింత్ ఏరియా, 3వ అంతస్తు (పిటిఐఎన్ నెం. 1250612676)లోని నివాస ఫ్లాట్ నెం.301 యావదాస్తి.
సరిహద్దులు: ఉత్తరం: భాళీ ప్రదేశం మరియు ఫ్లాట్ నెం. 302, **దక్షిణం:** భాళీ ప్రదేశం, **తూర్పు:** భాళీ ప్రదేశం, **పడమర:** కారిడార్ మరియు ఫ్లాట్ నెం.304.
తేది: 18-08-2025 సం/- అధీకృత అధికారి, తెలంగాణ గ్రామీణ బ్యాంక్
ప్రదేశం: హైదరాబాద్ (పూర్వపు డెక్కన్ గ్రామీణ బ్యాంక్)

యూనియన్ బ్యాంక్ Union Bank of India
ఎం.జి.రోడ్ బ్రాంచ్
డి.నెం. 1-8-229/1, రుద్రం టవర్స్, పి.జి. రోడ్, సికింద్రాబాద్- 500003
స్వాధీనతా ప్రకటన
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(1))
అది అలాఉండగా, **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎం.జి.రోడ్ బ్రాంచ్** వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (సెకండ్) యాక్ట్, 2002 (యాక్ట్ నెం. 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 3తో చదవబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోపుగా నోటీసు నందు తెలియజేయబడిన మొత్తం **రూ.67,92,478.45 (రూపాయలు అరవై ఏడు లక్షలు తొంభై రెండు వేల నాలుగు వందల డెబ్బై ఎనిమిది మరియు పైసలు నలభై ఐదు మాత్రమే)**లను చెల్లించవలసిందిగా **రుణగ్రహీత/లు & హామీదారు/లు విస్ నమిత కౌర్ & శ్రీ రిషిపాల్ సింగ్** వారిని కోరుతూ **11/06/2025** తేదీతో **డిమాండ్ నోటీసు** జారీ చేసినారు.
రుణగ్రహీత బకాయి మొత్తమును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడు సదరు యాక్ట్ యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇచ్చట దిగువ వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు **21 ఆగస్టు, 2025న స్వాధీనము** చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేస్తూ నోటీసు ఇవ్వడమైనది.
సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలైననూ **రూ.67,92,478.45 (రూపాయలు అరవై ఏడు లక్షలు తొంభై రెండు వేల నాలుగు వందల డెబ్బై ఎనిమిది మరియు పైసలు నలభై ఐదు మాత్రమే)** మరియు అందుమీది వడ్డీ కొరకు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారి ఛార్జికి లోబడియుండునని ముఖ్యంగా రుణగ్రహీత(ల)ను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలముగా హెచ్చరించడమైనది.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు రుణగ్రహీతకు లభించే సమయానికి సంబంధించి చట్టము యొక్క సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8) నిబంధనలను గమనించవల్సిందిగా రుణగ్రహీతల దృష్టికి తేవడమైనది.
ఆస్తి షెడ్యూల్
తెలంగాణ రాష్ట్రం, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ క్రింద రంగారెడ్డి జిల్లా, బాలాపూర్ రెవెన్యూ మండలం, నాదర్‌గుల్ గ్రామం వద్ద ఉన్న సర్వే నెం. 747లోని ఆర్‌సిసి రూఫ్‌తో 783 చ.అ.ల ప్లింత్ ఏరియాతో గ్రౌండ్ ఫ్లోర్ కలిగిన 150 చ.గ.లు (లేదా) 125.41 చ.మీ.ల విస్తీర్ణము గల ఫ్లాట్ నెం. 191 తూర్పు భాగములోని గృహం యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 30 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: ఫ్లాట్ నెం.228, తూర్పు: ఫ్లాట్ నెం.192, పశ్చిమం: ఫ్లాట్ నెం.191 పశ్చిమ భాగం.
ఆస్తి యజమానులు: శ్రీమతి నమిత కౌర్
తేది: 21-08-2025, ప్రదేశం: హైదరాబాద్ అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

COUNTRY CONDO'S LIMITED
CIN: L63040TG1987PLC007811
Registered Office : # 7-1-19/3, 1st Floor, I. S. R. Complex, Kundanbagh, Begumpet,Hyderabad – 500 016, Telangana, India
Ph: 91-40-66533618; Email: info@countrycondos.co.in
Website:https://countrycondos.co.in/
COUNTRY CONDO'S LIMITED యొక్క 38వ వార్షిక సర్వసభ్య సమావేశం
ఎజిఎం యొక్క ఏర్పాటు నోటీసులో తెల్పిన వ్యాపార లావాదేవీలు నిర్వర్తించుటకు కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖచే జారీ చేయబడిన జనరల్ సర్క్యులర్ నెం. 14/2020 తేది ఏప్రిల్ 8, 2020, నెం.17/2020 తేది ఏప్రిల్ 13, 2020, నెం.39/2020 తేది డిసెంబర్ 31, 2020, నెం.02/2021 తేది జనవరి 13, 2021, నెం. 21/2021 తేది డిసెంబర్ 14, 2021, నెం. 2/2022 తేది మే 5, 2022, నెం.11/2022 తేది డిసెంబర్ 28, 2022, నెం. 09/2023 తేది సెప్టెంబర్ 25, 2023 మరియు నెం. 09/2024 తేది సెప్టెంబర్ 19, 2024 (ఉమ్మడిగా 'సర్క్యులర్లు'గా పిలువబడతాయి)తో చదువుకొనే కంపెనీల చట్టం 2013 యొక్క నిబంధనలకు అనుగుణంగా వీడియో కాన్ఫరెన్సింగ్ / ఇతర ఆడియో విజువల్ పద్ధతులు (వికి/ఓఎవిఎం) ద్వారా శుక్రవారం, సెప్టెంబర్ 26, 2025న మ.గం. 2.00 (ఐఎస్‌టి) వద్ద COUNTRY CONDO'S LIMITED ("ది కంపెనీ") యొక్క సభ్యుల 38వ వార్షిక సర్వసభ్య సమావేశం (ఎజిఎం) జరుగుతుంది.
సర్క్యులర్లకు అనుగుణంగా ఎజిఎం యొక్క నోటీసు మరియు ఎఫ్.వై. 2024-25 వార్షిక నివేదిక యొక్క ఎలక్ట్రానిక్ ప్రతులు కంపెనీతో నమోదు అయిన ఇ-మెయిల్ ఐదిలు గల సభ్యులందరికీ పంపబడతాయి. ఈ డాక్యుమెంట్లు https://countrycondos.co.in/ వద్ద కంపెనీ యొక్క వెబ్‌సైట్‌పై కూడా అందుబాటులో ఉన్నాయి. వారి ఇ-మెయిల్ చిరునామాలను ఇంకా నమోదు చేసుకొనని సభ్యులు ఎజిఎం, వార్షిక నివేదిక & ఎలక్ట్రానిక్ పద్ధతి ద్వారా పంపించుటకు అనుమతించిన ఇతర డాక్యుమెంట్లను స్వీకరించుటకు వారి పేరు, ఫోలియో నెం., ఇ-మెయిల్ ఐడిని info@countrycondos.co.in/ నకు ఇ-మెయిల్ చేయడం ద్వారా వారి ఇ-మెయిల్ చిరునామాను నమోదు చేసుకొనవలసినదిగా అభ్యర్థించడమైనది.
భౌతిక రూపంలో వాటాలు కలిగిన లేదా కంపెనీతో వారి ఇ-మెయిల్ చిరునామాలను ఇంకా నమోదు చేసుకొనని సభ్యులు ఈ దిగువ తెల్పిన ప్రక్రియ మరియు ఎజిఎం ఏర్పాటు యొక్క నోటీసులో ఇవ్వబడిన సూచనలను అనుసరించుట ద్వారా ఇంకనూ వారి ఓటును వేయవచ్చును.
For M/s.COUNTRY CONDO'S LIMITED
Sd/-
D. KRISHNA KUMAR RAJU
VICE-CHAIRMAN &CEO
DIN: 00115553
Place: Hyderabad
Date: 26/08/2025

కెనరా బ్యాంక్ Canara Bank
Syndicate
ఎఆర్ఎం బ్రాంచ్, హైదరాబాద్ (డిపి కోడ్: 2752)
హైదరాబాద్ సర్కిల్ ఆఫీస్: నెం.10-3-163 & 10-3-163/ఎ, ప్లాట్ నెం. 85, రైల్ నిలయం పక్కన, ఎస్.డి. రోడ్, సికింద్రాబాద్-500026. ఇ.మెయిల్: cb2752@canarabank.com.
సంప్రదించు నంబర్: 040-27725283
Ref: 2752/REC/RN